GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 17-8-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




8లో

# చోరీలకు పాల్పడుతున్న పార్ధీ గ్యాంగ్ అరెస్టు

**తాళం వేసిన ఇళ్లు, షట్టర్లను లక్ష్యంగా చేసుకుని వరుస**

**ఇద్దరు నిందితులు అదుపులో.. 11 చోరీ కేసుల్లో నేరాల అంగీకారం**

**శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్**

# రెండేండ్లు.. 2,353 లైంగికదాడులు

విశ్వనగరంగా పేరొందిన హైదరాబాద్‌లో మహిళలు, చిన్నారుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతున్నది. చిన్నారులు, మహిళలపై రోజురోజుకూ అరాచకాలు పెరిగిపోతున్నాయి. పోలీసుల గణాంకాల ప్రకారం 2024-25 సంవత్సరాల్లో నమోదైన లైంగికదాడి కేసులు, పోక్సో కేసుల్లో అత్యధికంగా గ్రేటర్ హైదరాబాద్‌లోనే నమోదైనట్లు తెలుస్తోంది. గత రెండేండ్లలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ..ఈ ట్రైకమిషనరేట్ల పరిధిలో 3017 పోక్సో కేసులు నమోదు కాగా, లైంగికదాడి కేసులు 2,353 నమోదయ్యాయి.ాజాగా గడిచిన ఏడునెలలో మరో 1200 కేసులు అదనంగా ఉంటాయని పోలీసు అధికారులు చెబుతున్నారు. ఈ కేసుల్లో ఎక్కువ శాతం బాధితులకు తెలిసివారు, పక్కింటివారు, స్నేహితులు ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగుచూసింది. మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో గడిచిన 7 నెలల వ్యవధిలోనే ఏకంగా 270 లైంగిక, గృహహింస, వేధింపుల కేసులు నమోదైనట్లు ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ఓ అధికారి చేసిన వ్యాఖ్యలు మహిళల భద్రతపై ప్రమాదఘంటికలు మోగిస్తున్నట్లుగా తెలుస్తోంది.

## పర్మిషన్ రద్దు చేసినా...

# నిర్మాణం ఆగుతుందా?

**కూకట్‌పల్లిలో యథేచ్ఛగా అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణం**

**ఓపెన్ స్పేస్, మాస్టర్ ప్లాన్ రోడ్డు కబ్జా ఆరోపణలు**

**పర్మిషన్ రద్దు చేసిన ఉత్తర్వులు కాగితాలకే పరిమితమా? అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం**


**టౌన్ ప్లానింగ్ నుంచి ఉన్నతాధికారుల వరకు 'ముడుపుల' ఆరోపణలు.. సమగ్ర విచారణకు డిమాండ్**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూకట్‌పల్లి ప్రాంతంలో అక్రమ నిర్మాణాలపై మరోసారి తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతోందని గుర్తించి అనుమతిని రద్దు చేసినప్పటికీ, అదే ప్రదేశంలో బహుళ అంతస్తుల నిర్మాణం యథేచ్ఛగా కొనసాగుతుండటం స్థానికుల్లో ఆందోళనకు కారణమైంది. అధికారికంగా అనుమతి రద్దు చేసిన తర్వాత కూడా నిర్మాణం ఎలా కొనసాగుతోంది? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

**కూకట్‌పల్లి, ఆగస్టు 16 (క్రైమ్ మిర్రర్) :**

కూకట్‌పల్లి సర్కిల్--52 పరిధిలోని బాలాజీనగర్‌లో సర్వే నంబర్ 1084, ప్లాట్ నంబర్ 15-21-150/104లో ఆంజు కుమారి వైష్ణవ్ యజమాని/నిర్మాణదారుగా పేర్కొంటున్న భవన నిర్మాణంపై వివాదం నెలకొంది. తొలుత పార్కింగ్ కోసం స్టిల్ట్‌తో పాటు రెండు అంతస్తులకు అనుమతి తీసుకున్నట్లు సమాచారం. అయితే, సంబంధిత స్థలం ఓపెన్ స్పేస్ జోన్‌లో ఉండటంతో పాటు మాస్టర్ ప్లాన్ రహదారి పరిధిలోకి వస్తుందని, అలాగే 2020 కటాఫ్ తేదీ తర్వాత నమోదైన అనధికార లేఅవుట్‌కు సంబంధించినదిగా అధికారులు గుర్తించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో 2024 జూన్ 26న సంబంధిత అనుమతిని అధికారులు రద్దు చేసినట్లు పేర్కొంటున్నారు. అయినప్పటికీ నిర్మాణ పనులు ఆగకుండా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.




...OF THE BUILDING PERMISSION...
Smt. ANJU KUMARI VAISHNAV
W/o SRI. DILJEET VAISHNAVA
R/O. H.NO.15-21-230/A, PLOT.NO.85/A,
BALAJI NAGAR, KUKATPALLY,
HYDERABAD-500072.
TELANGANA.

| | |
|---|---|
| Lr No | 404716/GHMC/94... |
| Date | 26-06-2024 |

Dear Sir/Madam,

Sub: GREATER HYDERABAD MUNICIPAL CORPORATION - Proposed constructi... Individual Residential Building on Plot No/House No: PART OF PLOT.NO. ... AND H.NO.15-21-150/104, (OLD.NO.21-150/42), Locality: BALAJI NAGAR, Survey No: 1084, Kukatpally(V), Moosapet Circle 23, Kukatpally Zone, Kukatpally(M), GHMC, Medchal - Malkajgiri(Dist) Misrepresentation of F... Permission Revoked - Reg.

Ref:
1. Building Registration / Self Certification vide no : 404716/GHMC/9489/2024 dated: 01-06-2024. Issued through the T... bPASS application.
2. Post verification dt 26-06-2024.

...ference to subject & references cited, it is to inform that you have obtained ...ssion for construction of Stilt for Parking + 2 Upper Floor in Plot No/House ...O. 39 AND H.NO.15-21-150/104, (OLD.NO.21-150/42), Locality: BALAJI ... ...katpally(V), Moosapet Circle 23, Kukatpally Zone, Kukatpally(M) ... ...ist), based on Self Certification submitted by you and the ... ...ions of Building Rules 2012 vide G.O.Ms No: 168 ... ...and as per the provisions of approved ... ...obtained by misrepresen...

# పర్మిషన్ రద్దు చేసినా... నిర్మాణం ఆగుతుందా?

అనుమతి రద్దు చేసిన తర్వాత కూడా నిర్మాణం కొనసాగుతుండటంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనుమతి లేని నిర్మాణాన్ని నిలిపివేయాల్సిన అధికారులు ఇప్పటివరకు ఎందుకు కఠిన చర్యలు తీసుకోలేదని ప్రశ్నిస్తున్నారు."అనుమతి రద్దు చేసినా నిర్మాణం ఎలా కొనసాగుతోంది? అధికారులు నిర్మాణాన్ని ఎందుకు అడ్డుకోవడం లేదు?" అంటూ స్థానికులు నిలదీస్తున్నారు. నిర్మాణ దారుడికి అధికారుల నుంచి పరోక్ష సహకారం అందుతోందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

**ముడుపుల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు**

ఈ వ్యవహారంలో కింది స్థాయి టౌన్ ప్లానింగ్ సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు 'ప్యాకేజీ' పేరుతో ముడుపుల వ్యవహారం నడిచిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతి రద్దు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, వాటిని అమలు చేయకుండా నిర్మాణానికి అవకాశం కల్పించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

"పర్మిషన్ రద్దు కాగితాలపై మాత్రమే చూపించి, నిర్మాణాన్ని మాత్రం కొనసాగనిస్తున్నారా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అయితే, అధికారులకు ముడుపులు అందాయనే ఆరోపణలపై సంబంధిత శాఖలు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**మాస్టర్ ప్లాన్ రోడ్డు సంగతేంటి?**

ఈ నిర్మాణం జరుగుతున్న ప్రాంతం నుంచి మాస్టర్ ప్లాన్ రహదారి వెళ్లే అవకాశం ఉందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. మాస్టర్ ప్లాన్ రోడ్లను భవిష్యత్ ప్రజా అవసరాల కోసం రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. అలాంటి ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇస్తే భవిష్యత్‌లో రహదారి విస్తరణకు తీవ్ర ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఓపెన్ స్పేస్ ప్రాంతం ఆక్రమణకు గురైతే స్థానికులకు అందాల్సిన ప్రజా సౌకర్యాలపై ప్రభావం పడుతుందని వారు పేర్కొంటున్నారు.

**నియోజకవర్గంలో 'హైడ్రా' ఎక్కడ?**

ప్రభుత్వ స్థలాలు, చెరువులు, బఫర్ జోన్లు, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన స్థలాల పరిరక్షణలో చర్యలు తీసుకుంటున్న హైడ్రా దృష్టికి ఈ నిర్మాణం ఎందుకు రాలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. "సామాన్యుల చిన్న నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించే అధికారులు, భారీ నిర్మాణాల విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నారు?" అని వారు నిలదీస్తున్నారు. ఓపెన్ స్పేస్ లేదా మాస్టర్ ప్లాన్ రోడ్డు పరిధిలో నిర్మాణం జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. విజిలెన్స్ విచారణకు డిమాండ్. ఈ మొత్తం వ్యవహారంపై రాష్ట్ర విజిలెన్స్ విభాగం సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతి రద్దు చేసిన తర్వాత కూడా నిర్మాణం ఎలా కొనసాగిందో, సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారో, నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, పత్రాలు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయో విచారించాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఈ క్రమంలో స్థానికుల ప్రధాన డిమాండ్లు**

సర్కిల్--52 టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణంపై తక్షణమే సమగ్ర తనిఖీ నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే నిర్మాణాన్ని నిలిపివేయాలి. అనుమతి రద్దు ఉత్తర్వులు అమల్లో ఉంటే వాటిని కఠినంగా అమలు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఓపెన్ స్పేస్, మాస్టర్ ప్లాన్ రోడ్డు ఆక్రమణ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్థల పరిశీలన నిర్వహించాలి. ముడుపులు తీసుకున్నారనే ఆరోపణలపై స్వతంత్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలి. నిర్మాణానికి సంబంధించి జారీ చేసిన అనుమతులు, రద్దు ఉత్తర్వులు, తదుపరి తీసుకున్న చర్యల వివరాలను ప్రజలకు వెల్లడించాలి. అక్రమ నిర్మాణం నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.

**పర్మిషన్ రద్దు చేసినా... ఆగుతామా ఏంటి?**

కూకట్‌పల్లిలో అక్రమ నిర్మాణాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్‌లో మరింత మంది నిర్మాణదారులు నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనుమతి రద్దు చేసినా నిర్మాణం కొనసాగితే... అధికారుల ఆదేశాలకు విలువ ఏమిటి? ఓపెన్ స్పేస్, మాస్టర్ ప్లాన్ రోడ్డు రక్షణలో అధికారులు విఫలమైతే బాధ్యత ఎవరిది?

**అక్రమ నిర్మాణంపై చర్యలు ఎప్పుడు?**

అనే ప్రశ్నలు ఇప్పుడు కూకట్‌పల్లి ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వాస్తవాలను ప్రజల ముందుంచి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరిగితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పూజా చోక్సా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి,మూగ, చెవిటి చిన్నారులకు అల్పాహార వితరణ

**మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు.**

క్రైమ్ మిర్రర్, ఆగస్టు 16: పూజా చోక్సా జన్మదినాన్ని పురస్కరించుకుని కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో మూగ మరియు చెవిటి చిన్నారుల పాఠశాలలో ఆదివారం ఉదయం అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ తో పాటు అధికారులు, సభ్యులు పాల్గొని చిన్నారులకు అల్పాహారం అందించారు. సేవా కార్యక్రమంలో భాగంగా చిన్నారులు చేతులు జోడించి పూజా చోక్సా కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, జన్మదిన వేడుకలను కేవలం వ్యక్తిగత సంబరాలకే పరిమితం చేయకుండా సమాజంలోని అవసరమైన వారికి సేవ చేయడం ద్వారా మరింత అర్థవంతంగా జరుపుకోవచ్చని తెలిపారు. "మానవ సేవే మాధవ సేవ --- మానవులోనే మాధవుడిని దర్శిద్దాం"అనే సందేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.




## యువసేన ఆధ్వర్యంలో పత్రికా సోదరులకు ఘన సన్మానం

క్రైమ్ మిర్రర్ : శంకర్‌పల్లి : యువ శౌర్య సేన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పత్రికా సోదరులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా యువ శౌర్య సేన ఫౌండర్ రవీందర్ యాదవ్ లంటూ, వైస్ ప్రెసిడెంట్ గంగాధర్‌లు పత్రికా ప్రతినిధులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ లంటూ మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న మంచి, చెడు విషయాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంలో పత్రికా ప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. యువతను చైతన్యపరచడం, సమాజంలో మార్పు తీసుకురావడం కోసం యువ శౌర్య సేన నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. పత్రికా సోదరులను గౌరవించడం తమ సంస్థకు ఎంతో సంతోషంగా ఉందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. వైస్ ప్రెసిడెంట్ గంగాధర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేస్తున్న పత్రికా ప్రతినిధుల సేవలు అభినందనీయమని అన్నారు. యువ శౌర్య సేన ఆధ్వర్యంలో జర్నలిస్టులను సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ శౌర్య సేన సభ్యులు, పత్రికా ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక రసాయనాల అక్రమ విక్రయం

**ఐదుగురు నిందితులపై కేసు.. భారీగా వాహనాలు స్వాధీనం**

చిట్యాల క్రైమ్ మిర్రర్: నల్లగొండ జిల్లా: పారిశ్రామిక రసాయనాలను అక్రమంగా దారి మళ్లించి విక్రయిస్తున్న ముఠాపై పోలీసులు దాడులు నిర్వహించారు. రసాయనాలను అనుమతులు లేకుండా తరలిస్తున్నట్లు గుర్తించి పలువురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. రూ.65 లక్షల రసాయనాల తరలింపునిందితులు రసాయనాలను ట్యాంకర్ వాహనాల్లో తరలిస్తూ, వాటిని అక్రమంగా విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. విచారణలో భాగంగా పలువురు వ్యక్తుల వివరాలను సేకరించారు.

**ఐదు వాహనాలు స్వాధీనం**

పోలీసులు 2 ట్యాంకర్ వాహనాలు, 1 మినీ డి సేమ్, 2 కెమికల్ ట్యాంకర్లను స్వాధీనం చేసుకున్నారు. వాటి నంబర్లు గా ఉన్నాయి.పారిశ్రామిక రసాయనాలను అనుమతులు లేకుండా తరలించడం, విక్రయించడం చట్టవిరుద్ధమని పోలీసులు హెచ్చరించారు. రసాయనాల అక్రమ రవాణాకు సహకరించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని





# పెద్దకంజర్లకు వెలుగులు..

**కౌన్సిలర్ సొంత నిధులతో సోలార్ వీధి దీపాలు**

**పెద్దకంజర్లలో వీధి దీపాలు ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్**

**సొంత నిధులతో వీధి దీపాలు.. కౌన్సిలర్ సేవలను అభినందించిన జీఎంఆర్**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 14:** గ్రామ అభివృద్ధికి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని పెద్ద కంజర్ల గ్రామంలో రెండవ వార్డ్ కౌన్సిలర్ సారా లావణ్య లక్ష్మణ్ ఆధ్వర్యంలో మూడు లక్షల రూపాయల సొంత నిధులతో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ దీపాలు, స్తంభాలను శనివారం రాత్రి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని తెలిపారు. ప్రధానంగా మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సొంత నిధులతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊర్మిల వెంకటరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు నసీమ బేగం నవాబ్, సల్మాన్, సీనియర్ నాయకులు రామచందర్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పూరీ జగన్నాథ్ ఆలయ నమూనాలో కనువిందు కానున్న బాలాపూర్ గణనాథుడు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) ఏటేటా ప్రత్యేకతను చాటుకుంటున్న బాలాపూర్ గణనాథుడు ప్రతి సంవత్సరం భక్తులకు వైభవంగా దర్శనమిస్తున్న బాలాపూర్ గణేష్ ఈ ఏడాది మరో అద్భుతమైన ఒడిస్సా లోని పవిత్ర పుణ్యక్షేత్రం పూరి జగన్నాథ్ స్వామి ఆలయ తోరణంలో భక్తులను కనువిందు చేయబోతున్నారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. గతంలో అరుణాచలేశ్వర ఆలయం, విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ ఆలయం, యాదాద్రి స్వర్ణగిరి ఆలయం, అయోధ్య శ్రీరామ మందిరం వంటి పుణ్యక్షేత్రాల థీమ్‌లలో బాలాపూర్ గణేష్ భక్తులకు దర్శనమిచ్చి విశేష ఆదరణ పొందారు. ఈ అద్భుతమైన ఆలయశ్రీ ప్రతి సంవత్సరం సుధాకర్ రెడ్డి డెకరేటర్స్ ఈ ఆలయ నమూనాలు వేయడం జరుగుతుంది. ప్రతి రూపం భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను, భక్తి శ్రద్ధలను మరింత పెంచింది. ఈ ఏడాది ఒడిశాలోని పవిత్ర పుణ్యక్షేత్రం పూరీ శ్రీ జగన్నాథ స్వామి ఆలయ థీమ్‌లో బాలాపూర్ గణేష్ భక్తులకు దర్శనం ఇవ్వబోతున్నారు. జగన్నాథ స్వామి ఆలయ వైభవాన్ని ప్రతిబింబించేలా రూపొందించనున్న ఈ ప్రత్యేక దర్శనం భక్తుల కళ్లకు పండుగలా, హృదయాలకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచేలా ఉండబోతోంది. గత సంవత్సరాల వైభవాన్ని కొనసాగిస్తూ ఈ ఏడాది పూరీ జగన్నాథ ఆలయ థీమ్‌లో బాలాపూర్ గణేష్ దర్శనం భక్తులకు మరపురాని అనుభూతిగా నిలవనుంది.



# మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బీజేపీ నాయకులు

**క్రైమ్ మిర్రర్,ఎల్బీనగర్,ఆగస్ట్ 16:** భారత మాజీ ప్రధాని, భారతరత్న, బీజేపీ అగ్రనేత అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ రింగ్‌రోడ్డులోని ఆయన విగ్రహానికి బీజేపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మేడ్చల్ జిల్లా ప్రభారి, ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగారెడ్డితో కలిసి కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ వాజ్‌పేయి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ సేవనే పరమావధిగా భావించి, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి నిస్వార్థ రాజకీయాలకు వాజ్‌పేయి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని కొనియాడారు. అసాధారణ వాక్చాతుర్యం, రాజకీయ పరిణతి, దేశం పట్ల అచంచలమైన నిబద్ధతతో భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ప్రధానమంత్రిగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధి, జాతీయ భద్రత, ఆర్థిక పురోగతి తదితర రంగాల్లో వాజ్‌పేయి తీసుకున్న నిర్ణయాలు దేశ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేశాయని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, దేశ అభివృద్ధికి కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు కొత్తపేట డివిజన్ నాయకులు వగ్గల



సుందర్ నారాయణ, వెంకట్ రెడ్డి, కొత్త తిరుమల,ఏలే పురందర్ తదితరులు పాల్గొని వాజ్‌పేయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 16(క్రైమ్ మిర్రర్):** భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ అటల్ బీహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘన నివాళిలు అర్పించడం జరిగింది. అటల్ బీహారీ వాజపేయి భారత రాజకీయాల్లో విలువలు, సిద్ధాంతాలు, దేశభక్తికి ప్రతీకగా నిలిచిన మహోన్నత నాయకులు. తన అసాధారణ వాగ్ధాటి, ప్రజాసేవ పట్ల అంకితభావం, జాతీయ సమగ్రతపై దృఢమైన నిబద్ధతతో దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. ప్రధానమంత్రిగా దేశ అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, జాతీయ భద్రత, ఆర్థిక ప్రగతికి ఆయన చేసిన కృషి మరువలేనిది. ముఖ్యంగా పోఖ్రాన్ అణు పరీక్షలు, స్వర్ణ చతుర్భుజి రహదారి ప్రాజెక్టు, గ్రామీణ రహదారుల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలు ఆయన దూరదృష్టికి నిదర్శనాలు. వాజపేయి చూపిన దేశభక్తి, ప్రజాసేవ, సుపరిపాలన, జాతీయవాద స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా



బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు చిలివేరు వెంకటేశం,వంగరి రఘు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, సూరపల్లి శివాజీ,వీరమళ్ళ జంగయ్య,డాక్టర్ సికిలమెట్ల వెంకటేశం, బద్దం యాదయ్య, ఇంద్రసేనారెడ్డి, పాలకూర శ్రీనివాస్ గౌడ్, అంతటి శ్రీనివాస్ గౌడ్,కోగురి శ్రవణ్, బద్దం రాము,దోర్నాల శివస్వామి,బద్దం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువసేన ఆధ్వర్యంలో పత్రికా సోదరులకు ఘన సన్మానం

**క్రైమ్ మిర్రర్ : శంకర్‌పల్లి:** యువ శౌర్య సేన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పత్రికా సోదరులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా యువ శౌర్య సేన ఫౌండర్ రవీందర్ యాదవ్ లంటూ, వైస్ ప్రెసిడెంట్ గంగాధర్‌లు పత్రికా ప్రతినిధులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ లంటూ మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న మంచి, చెడు విషయాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంలో పత్రికా ప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. యువతను చైతన్యపరచడం, సమాజంలో మార్పు తీసుకురావడం కోసం యువ శౌర్య సేన నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. పత్రికా సోదరులను గౌరవించడం తమ సంస్థకు ఎంతో సంతోషంగా ఉందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. వైస్ ప్రెసిడెంట్ గంగాధర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేస్తున్న పత్రికా ప్రతినిధుల సేవలు అభినందనీయమని అన్నారు. యువ శౌర్య సేన ఆధ్వర్యంలో జర్నలిస్టులను సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ శౌర్య సేన సభ్యులు, పత్రికా ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# శివన్నగూడెం ప్రాజెక్ట్ పూర్తికి గడువు ప్రకటించాలి

**దశాబ్దం గడిచిన పురోగతి లేదు**

**సాగునీటిపై ప్రభుత్వం మాటలకు చేతలకు పొంతనలేదు**

**రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలి**

**పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు సీపీఎం చలో హైదరాబాద్**

**ఆగష్టు 29, 30 భువనగిరి నుండి హైదరాబాద్ కు పాదయాత్ర**

**ఆగష్టు 31న ఇందిరా పార్క్ ముందు మహా ధర్నా**

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి యండి జహంగీర్**

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 16(క్రైమ్ మిర్రర్):** డిండి ప్రాజెక్టు నుండి ఎత్తిపోతల ద్వారా శివన్నగూడెం ప్రాజెక్టు లోకి నీరు తెచ్చి కరువు పీడిత ప్రాంతమైన మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగు నీరు అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఆదివారం సీపీఎం నారాయణపురం మండల కమిటీ ఆధ్వర్యంలో శివన్నగూడెం ప్రాజెక్టును పూర్తి చేసి రాచకొండ లిఫ్టి ఇరిగేషన్ ద్వారా నారాయణపూరం, చౌటుప్పల్ మండలాల్లోని రైతాంగానికి సాగునీరు అందించాలని కోరుతూ శివన్నగూడెం ప్రాజెక్టును చేయడం జరిగింది. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ మునుగోడు అంతానికి సాగు, తాగునీరు కోసం 2015లో గత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారని తెలిపారు. 11 సంవత్సరాలు గడిచిన నేటికి ప్రాజెక్టు పూర్తి కాలేదని పనులు నత్తనడక నడుస్తున్నాయని విమర్శించారు. ఎలాంటి నీటి ఆధారం లేని ఈ ప్రాంతానికి శివన్నగూడెం ప్రాజెక్ట్ ఎంతో కీలమైనది అని అన్నారు. ఈ ప్రాజెక్ట్ నుండి లిఫ్ట్ ద్వారా రాచకొండ ప్రాంతానికి నీరు తీసుకరావడం ద్వారా మాత్రమే నారాయణపురం, చౌటుప్పల్ మండలాల్లోని గ్రామాలకు నీరందుతుందని తెలిపారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేయకుండా



నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను మరియు కాలువలను, నల్లగొండ జిల్లాలో ఉన్న శివన్నగూడెం ప్రాజెక్టును తక్షణం పూర్తి చేయాలని, నిధులు విడుదల చేయాలని కోరుతూ ఈనెల 29, 30 భువనగిరి అంబేద్కర్ విగ్రహం నుండి హైదరాబాదు ఇందిరాపార్క్ వరకు పాదయాత్ర నిర్వహించి 31వ తేదీన వేలాది మందితో మహాధర్న నిర్వహిస్తున్నామని ఈ ధర్నాలో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలి జహంగీర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాస చారి, బూరుగు కృష్ణారెడ్డి, జల్లెల పెంటయ్య, జిల్లా కమిటీ సభ్యులు యండి పాషా, మండల నాయకులు రాచకొండ కృష్ణ, కొమ్ము మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# జడ్పిహెచ్ఎస్ మునుగోడు 2001 – 02 పూర్వ విద్యార్థుల సేవలు భేష్..

**ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహకాలు**

**అభినందనల వెల్లువ**

**సేవలో ముందుకు రావడం హర్షణీయం**

**సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్**

**2001 - 02 బ్యాచ్ ను ఆదర్శంగా తీసుకోవాలి**

**పూర్వ సీనియర్ ఉపాధ్యాయులు నళినిరంజన్**

**మునుగోడు క్రైమ్ మిర్రర్, ఆగష్టు 16 :** మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2026 పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, పాఠశాల 2001-02 బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.మొదటి స్థానంలో నిలిచిన యంపల్ల దీక్ష 10 వే రూాలు,ద్వితీయ స్థానంలో నిలిచిన బీమనపల్లి ఐష్ కు 5 వేల రూా మరియు దోటి గీత 5 వేల రూాలు,తృతీయ స్థానంలో నిలిచిన కృష్ణవేణి కి 3 వేల రూాలు ,ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, పాఠశాల సీనియర్ పూర్వ ఉపాధ్యాయులు నల్లి నిరంజన్ హాజరై, పూర్వ విద్యార్థుల చేతుల మీదుగా విద్యార్థులకు నగదు పురస్కారాలను అందించారు. పూర్వ విద్యార్థుల కృషి అభినందనీయం: సర్పంచ్ పాలకూరి రమాదేవి చదువుకున్న పాఠశాలను గుర్తుంచుకుని, ప్రస్తుత విద్యార్థులను ప్రోత్సహించేందుకు పూర్వ విద్యార్థులు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని సర్పంచ్ పాలకూరి రమాదేవి పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పోటీతత్వాన్ని, మరింతగా రాణించాలనే పట్టుదలను పెంచుతాయని అన్నారు. పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి: పూర్వ ఉపాధ్యాయులు నల్లి నిరంజన్ తాము చదివిన పాఠశాల రుణం తీర్చుకోవడంలో భాగంగా 2001-02 బ్యాచ్ విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని సీనియర్ పూర్వ ఉపాధ్యాయులు నల్లి నిరంజన్ తెలిపారు.విద్యార్థులు ఈ ప్రోత్సాహాన్ని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ౹ విద్యార్థులకు మావంతు ప్రోత్సహిస్తాం: 2001- 02 పూర్వ విద్యార్థులు మేము చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు విద్యకు తమ వంతుగా ప్రోత్సాహం అందించేందుకు మేము నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నాం..ప్రతి సంవత్సరం విద్యార్థులకు అందజేస్తాం అన్నారు.విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని, కోరారు. ౹ 2001 - 02 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సేవలు అభినదనీయం : ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో సౌకర్యార్థం సీసీ కెమెరాలు, అలుమారి,విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం హర్షణీయం అన్నారు. .పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలప్రసాద్,పాఠశాల చైర్మేన్ ఎల్లమ్మ 2001-02 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, కూరెళ్ళ జ్ఞానేశ్వర్,ముచ్చపోతుల రవి, బొల్లు సైదులు,జీడిమెట్ల రవీందర్,నారగోని శ్రీశైలం , ముచ్చపోతుల శ్రవణ్,చేనేత సంఘం డైరెక్టర్ బొల్ల చంద్రకళ, వార్డు సభ్యులు బిమనపల్లి పవిత్ర, నారగోని అనూష,ఉపాధ్యాయులు కునూరెడ్డి సత్తిరెడ్డి, రత్నయ్య,బాబురావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు..






# మహనీయుల స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దాం : డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్‌పేట్ సర్కిల్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, వివిధ విభాగాల అధికారులు, సెక్షన్ హెడ్‌లు, రెగ్యులర్ మరియు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ గారు మాట్లాడుతూ, అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. అలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

# శిక్షణలో నైపుణ్యం పొంది ఆర్థికంగా ఎదగాలి : ఎమ్మెల్యే సబితా ఇంద్రరెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిహెచ్ఎంసి మీర్పేట్ డివిజన్లో లయన్స్ క్లబ్ ఆఫ్ జిల్లెలగూడ గీతాంజలి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి హాజరై కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఉచిత శిక్షణ శిబిరాలలో మహిళలు నైపుణ్యం పొంది ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజనల్ చైర్ పర్సన్ లయన్ మురళీ మనోహర్, జోనల్ చైర్ పర్సన్ లయన్ దిలీప్ కుమార్, క్లబ్ సెక్రటరీ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, కోశాధికారి లయన్ శ్రీనివాస్ రెడ్డి, చార్టెడ్ ప్రెసిడెంట్ లయన్ సుధాకర్ రెడ్డి, క్లబ్ సభ్యులు రాజేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వేణుమాధవ్, జిల్లెలగూడ మాజీ ఎంపిటిసి ఏనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్, మరియు నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, పాల్గొన్నారు .



# ఆప్యాయంగా పరామర్శించిన ఎన్ హెచ్ ఆర్ సి టీమ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు...

**మాకం చంద్రమౌళి.... ఎన్ హెచ్ ఆర్ సి ఎగ్జిక్యూటివ్ నెంబర్**



**దేవరకొండ టౌన్ ఆగస్టు 16 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ఎన్ హెచ్ ఆర్ సి స్టేట్ జనరల్ సెక్రటరీ. గౌస్, మరియు ఎన్ హెచ్ ఆర్ సి టీమ్ ఆదివారం రోజు మా ఇంటికి విచ్చేసి, యశోద ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన నా కూతురిని ఆప్యాయంగా పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా మాకం చంద్రమౌళి మాట్లాడుతూ.. ఈ కష్ట సమయంలో మేమున్నాం అంటూ మా కుటుంబానికి ధైర్యం చెప్పిన మీ ఆప్యాయత, మానవత్వం, అండదండలు మాకు ఎంతో విలువైనవి. మీ ప్రేమాభిమానాలను ఎప్పటికీ మరువలేము. అని అన్నారు...ఎన్ హెచ్ ఆర్ సి స్టేట్ జనరల్ సెక్రటరీ డి. గౌస్ కి మరియు మొత్తం ఎన్ హెచ్ ఆర్ సి టీమ్ కు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు. తెలియ చేశారు.

## పూజా చోక్డా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి,మూగ, చెవిటి చిన్నారులకు అల్పాహార వితరణ

**మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు.**

**క్రైమ్ మిర్రర్, ఆగస్టు 16:** పూజా చోక్డా జన్మదినాన్ని పురస్కరించుకుని కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో మూగ మరియు చెవిటి చిన్నారుల పాఠశాలలో ఆదివారం ఉదయం అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ తో పాటు అధికారులు, సభ్యులు పాల్గొని చిన్నారులకు అల్పాహారం అందించారు. సేవా కార్యక్రమంలో భాగంగా చిన్నారులు చేతులు జోడించి పూజా చోక్డా కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, జన్మదిన వేడుకలను కేవలం వ్యక్తిగత సంబరాలకే పరిమితం చేయకుండా సమాజంలోని అవసరమైన వారికి సేవ చేయడం ద్వారా మరింత అర్థవంతంగా జరుపుకోవచ్చని తెలిపారు. "మానవ సేవే మాధవ సేవ --- మానవులోనే మాధవుడిని దర్శిద్దాం"అనే సందేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.



# కల్వకుర్తిలో ఎస్సై, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ రెండో బ్యాచ్ ప్రారంభం

**గ్రామీణ యువతకు ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో అండగా ఐక్యత ఫౌండేషన్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** గ్రామీణ ప్రాంత యువతకు ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో అండగా నిలవాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఓల్డ్ కృష్ణవేణి జూనియర్ కళాశాల భవనంలో నిర్వహిస్తున్న ఎస్సై, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ రెండో బ్యాచ్‌ను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఒక విద్యార్థి జీవితంలో ఉద్యోగం ఎంతో ముఖ్యమైనదని, ఉద్యోగం సాధించడం కేవలం నెలవారీ జీతం పొందడం మాత్రమే కాదని అన్నారు. ఉద్యోగం యువత జీవితానికి స్థిరత్వాన్ని, కుటుంబానికి ఆర్థిక భరోసాను, తల్లిదండ్రులకు సమాజంలో గౌరవాన్ని తీసుకువచ్చే గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖలో ఎస్సై, కానిస్టేబుల్ తదితర విభాగాల్లో 7 వేలకు పైగా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయడం పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతకు మంచి అవకాశమని తెలిపారు. "అవకాశం వచ్చినప్పుడు సిద్ధం కావడం కాదు.. అవకాశం రాకముందే సిద్ధంగా ఉండాలి" అనే లక్ష్యంతోనే ఉచిత శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. నోటిఫికేషన్ వెలువడిన ఈ సమయంలో యువత సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదవడంతో పాటు శారీరక దారుఢ్యంపై కూడా దృష్టి సారించి రాత పరీక్షకు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని సూచించారు.

**ఆరు మండలాల్లో మొదటి బ్యాచ్ విజయవంతం....**

ఇప్పటికే నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎస్సై, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ మొదటి బ్యాచ్‌ను విజయవంతంగా పూర్తి చేశామని రాఘవేందర్ రెడ్డి తెలిపారు. మొదటి బ్యాచ్ ద్వారా గ్రామీణ యువతకు నాణ్యమైన శిక్షణ, పరీక్షల ద్వారా నిరంతర ప్రాక్టీస్, అవసరమైన మార్గదర్శకత్వం అందించామని చెప్పారు. మొదటి బ్యాచ్‌లో వచ్చిన అనుభవం, విద్యార్థుల నుంచి వచ్చిన స్పందన ఆధారంగా మరింత మెరుగైన ప్రణాళికతో కల్వకుర్తిలో రెండో బ్యాచ్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న ప్రతి యువకుడికి సమాన అవకాశాలు లభించాలన్నదే తన లక్ష్యమని అన్నారు. ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారి ఏ ఒక్క విద్యార్థి కూడా తన ఉద్యోగ కలను వదులుకోకూడదని, ప్రతిభ ఉన్న యువతకు శిక్షణ, మార్గదర్శకత్వం అందించి ఉద్యోగ సాధన దిశగా



నడిపించడమే ఐక్యత ఫౌండేషన్ ఉద్దేశమని పేర్కొన్నారు. యువతకు కేవలం పోలీస్ ఉద్యోగ శిక్షణ మాత్రమే కాకుండా నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు, శిక్షణ, మార్గదర్శకత్వం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలన్నదే తన ప్రయత్నమని చెప్పారు. "మీ కలను మీరు నమ్మండి.. మీ సామర్థ్యాన్ని మీరు నిరూపించుకోండి.. మీ విజయానికి అవసరమైన సహకారం అందించేందుకు ఐక్యత ఫౌండేషన్ సేవలు ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటాయి" అంటూ విద్యార్థులకు భరోసా ఇచ్చారు.

**ఉచిత శిక్షణపై విద్యార్థుల హర్షం...**

ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న విద్యార్థులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమయ్యే అవకాశం కల్పించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి లేకుండా పూర్తిగా ఉచితంగా నాణ్యమైన శిక్షణ అందిస్తున్నందుకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు కోసం ఇలాంటి గొప్ప అవకాశాన్ని కల్పించడం ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తోందని, తమపై నమ్మకం ఉంచి ఉద్యోగ కలలను సాకారం చేసుకునే దిశగా అండగా నిలుస్తున్నందుకు ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటామని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బోజి రెడ్డి, అధ్యాపకులు మోహన్ లాల్, ఫౌండేషన్ సభ్యులు యూసుఫ్ బాబా, గణేష్, శేఖర్, శ్రీపతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 22 నుంచి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్ర

**టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ నిర్ణయం**

**సుబ్లేడులో షోయబుల్లా ఖాన్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభం**

**నియోజకవర్గాల వారీగా కొనసాగనున్న యాత్ర**

**విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టులకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి పిలుపు**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కోసం ఈనెల 22వ తేదీ నుంచి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (హెచ్ - 2843) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించినట్లు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మంలో ఆదివారం నిర్వహించిన కమిటీ సమావేశంలో ఈ మేరకు తీర్మానించినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా పాదయాత్ర నిర్వహించాలని తలపెట్టినట్లు చెప్పారు. నిజాం ప్రభువుకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన జర్నలిస్టు, కవి షోయబుల్లా ఖాన్ వర్ధంతిని పురస్కరించుకొని పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలోని అయన విగ్రహం వద్ద నుంచి ఈ పాదయాత్ర ప్రారంభమవుతుందని వివరించారు. సుబ్లేడులో మొదలయ్యే ఈ పాదయాత్ర అక్కడి నుంచి నేరుగా తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి మండల కేంద్రాలతో పాటు ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీలో కొనసాగుతుందని వివరించారు. ఆయా ప్రాంతాల్లోని జర్నలిస్టులతో కలిసి సాగే ఈ పాదయాత్రకు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు సంఘీభావం తెలపాల్సిందిగా కోరారు. నియోజకవర్గాల వారీగా సాగే ఈ పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టులకు పిలుపునిచ్చారు.

# భగ్న విప్లవ ప్రేమికుడు రాయల చంద్రశేఖర్ మృతిపై సమగ్ర విచారణకు డిమాండ్









**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** విప్లవోద్యమంలో సుదీర్ఘకాలం పనిచేసిన రాయల చంద్రశేఖర్ జీవితం, ఆయన మృతి, చివరి రోజుల్లో ఎదుర్కొన్న పరిస్థితులపై సమగ్రంగా చర్చిస్తూ "ఓ భగ్న విప్లవ ప్రేమికుడు రాయల చంద్రశేఖర్" పుస్తకావిష్కరణ సభ ఆదివారం ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగింది. చంద్రశేఖర్ సహచరులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పాటు వివిధ విప్లవ, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన కేంద్ర, రాష్ట్ర స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన జీవితం, ఉద్యమ ప్రస్థానం, మృతి చుట్టూ నెలకొన్న సందేహాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. చంద్రశేఖర్ మృతిని కేవలం వ్యక్తిగత విషాదంగా చూడకుండా, ఆయన సుదీర్ఘ విప్లవ ప్రస్థానం, ఉద్యమంలో ఎదుర్కొన్న ఒత్తిళ్లు, చివరి దశలో చోటుచేసుకున్న పరిణామాలపై లోతైన సమీక్ష అవసరమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.

### "మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయి"

సభలో మాట్లాడిన పలువురు నాయకులు రాయల చంద్రశేఖర్ మృతిపై ఇప్పటికీ అనేక ప్రశ్నలు, అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయన మృతి వెనుక వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలంటే సమగ్ర విచారణ అవసరమని డిమాండ్ చేశారు. ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులుపీ. ప్రసాద్ మాట్లాడుతూ చంద్రశేఖర్ ఏడు ప్రాంతాల్లో తిరుగుతూ విప్లవోద్యమంలో పనిచేశారని, ఆయన మృతిపై మైక్రో, మ్యాక్రో స్థాయిల్లోనూ విచారణ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆయన ఉద్యమ జీవితంలోని వివిధ దశలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు.

### "50 ఏళ్ల విప్లవోద్యమంలో డీ-క్లాసిఫికేషన్ జీవితం"

సతీష్ చందర్ మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ దాదాపు 50 సంవత్సరాల విప్లవోద్యమ జీవితాన్ని కొనసాగించారని, డీ-క్లాసిఫికేషన్ జీవితం గడిపిన వ్యక్తిగా ఆయన ప్రస్థానాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒక వ్యక్తిని బలహీనమైన పరిస్థితులకు నెట్టివేసే పరిస్థితులకు ఎవరు కారణమయ్యారనే అంశాన్ని కూడా సమీక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

### మాస్‌లైన్ పార్టీ వైఖరిపై ప్రశ్నలు

చంద్రశేఖర్ చివరి దశలో ఎదుర్కొన్న మానసిక పరిస్థితులపై కార్యక్రమంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలను ప్రదర్శించారు. మాస్‌లైన్ పార్టీతో ఆయనకు ఏర్పడిన విభేదాలు, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు, ఆయనను మానసికంగా కృంగదీసిన పరిస్థితులపై ప్రజెంటేషన్‌లో వివరించినట్లు సభ నిర్వాహకులు తెలిపారు. రాయల చంద్రశేఖర్ సహచరి రాయల విమల మాట్లాడుతూ తనపై, తన భర్తపై వివిధ రకాలుగా నేరస్తులుగా ముద్ర వేసే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. తమ కుటుంబం ఎదుర్కొన్న పరిస్థితులను, చంద్రశేఖర్ చివరి రోజుల్లో చోటుచేసుకున్న పరిణామాలను సమాజం ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

### "కమ్యూనిస్టులంతా ఒక్కటై ఆలోచించాలి"

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ మృతి విచారించదగినదని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి చెందిన వారంతా విభేదాలను పక్కనపెట్టి ఒకటై ఆలోచించాల్సిన అవసరం ఉందని సూచించారు. రానున్న కాలమంతా కమ్యూనిస్టులు దేనని పిడిఎస్‌ఈ నుండి వచ్చిన ఎందరో పెద్దపెద్ద పదవులకు ఉద్యోగాలకు నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు

### "మృతి చెందిన నాటి నుంచి అపోహలు"

సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రశేఖర్ మరణించిన నాటి నుంచి అనేక రకాల అపోహలు ప్రచారంలో ఉన్నాయని అన్నారు. సభలో విడుదల చేసిన ఆడియో ద్వారా ఈ వ్యవహారానికి సంబంధించి కొన్ని అంశాలు స్పష్టమయ్యాయని పేర్కొన్నారు. వాస్తవాలను నిర్ధారించేందుకు సమగ్ర పరిశీలన జరగాలని అన్నారు.

### "పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలి"

ఏకేఎంఎస్ జాతీయ నాయకులు వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ రాయల విమల రచించిన పుస్తకం మాస్‌లైన్ పార్టీతో పాటు విప్లవ పార్టీలన్నింటినీ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని ప్రశ్నిస్తోందన్నారు. ఉద్యమంలో పనిచేసిన వ్యక్తుల జీవితాలు, వారి కుటుంబాలు ఎదుర్కొన్న సమస్యలపై రాజకీయ సంస్థలు బాధ్యతగా సమీక్షించుకోవాలని సూచించారు. మధు మాట్లాడుతూ చంద్రశేఖర్ మృతి తర్వాత కూడా ఆయన కుటుంబంపై దాడులు కొనసాగుతున్నాయని ఆరోపించారు. మాస్‌లైన్ పార్టీ తన వైఖరిపై సమీక్షించుకోవాలని, తమకు ఎలాంటి తప్పు లేకపోతే ఈ సభకు హాజరుకాకపోవడానికి కారణమేంటో ప్రజలకు వివరించాలని ప్రశ్నించారు.

### "ఆత్మహత్యా? హత్యా? వాస్తవాలు వెలుగులోకి రావాలి"

సభలో కొంతమంది వక్తలు రాయల చంద్రశేఖర్ మృతిని "ఆత్మహత్యగా కాకుండా హత్యగా అనుమానించాల్సిన పరిస్థితులు ఉన్నాయి" అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి తుది నిర్ధారణ రావాలంటే స్వతంత్ర, సమగ్ర విచారణ అవసరమని వారు పేర్కొన్నారు. చంద్రశేఖర్‌ను బలహీనమైన పరిస్థితుల్లోకి నెట్టివేసిన కారణాలు, ఆయన ఎదుర్కొన్న మానసిక ఒత్తిళ్లు, పార్టీ అంతర్గత పరిణామాలు, కుటుంబంపై వచ్చిన ఆరోపణలు తదితర అంశాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించాలని సభలో పలువురు డిమాండ్ చేశారు.

### విప్లవోద్యమంలో చంద్రశేఖర్ పాత్రపై స్మరణ

రాయల చంద్రశేఖర్ జీవితాన్ని స్మరించుకుంటూ పలువురు వక్తలు ఆయన వివిధ ప్రాంతాల్లో పనిచేసిన విధానాన్ని, ఉద్యమానికి అంకితమైన జీవితాన్ని గుర్తుచేశారు. వ్యక్తిగత జీవితాన్ని పక్కనపెట్టి ఉద్యమానికే ప్రాధాన్యతనిచ్చిన ఆయనలాంటి కార్యకర్తల జీవితాలను చరిత్రలో నమోదు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. పుస్తకావిష్కరణ సభ కేవలం ఒక పుస్తకాన్ని ఆవిష్కరించే కార్యక్రమంగా కాకుండా, రాయల చంద్రశేఖర్ జీవితం, ఆయన ఉద్యమ ప్రస్థానం, కుటుంబం ఎదుర్కొన్న పరిణామాలు, మృతి చుట్టూ నెలకొన్న అనుమానాలపై బహిరంగ చర్చకు వేదికగా మారింది.

### నిజాలు వెలుగులోకి రావాలన్న డిమాండ్

చంద్రశేఖర్ మృతిపై ఎవరి ఆరోపణలు నిజమో, ఎవరి వాదనల్లో వాస్తవం ఉందో తేల్చాల్సింది సమగ్ర విచారణ ద్వారానేనని సభలో పలువురు అభిప్రాయపడ్డారు. రాజకీయ విభేదాలకు అతీతంగా వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, ఆయన కుటుంబానికి న్యాయం జరగాలని, విప్లవోద్యమంలోని సంస్థలు తమ వైఖరిని పునఃసమీక్షించుకోవాలని నాయకులు కోరారు. రాయల చంద్రశేఖర్ జీవితం, మృతి చుట్టూ కొనసాగుతున్న చర్చకు ఈ పుస్తకావిష్కరణ సభ మరోసారి తెరతీసింది. ఆయన మృతి వెనుక అసలు వాస్తవాలు ఏమిటన్నది సమగ్రంగా వెలుగులోకి రావాలంటే నిష్పాక్షిక విచారణే కీలకమనే అభిప్రాయం సభలో బలంగా వినిపించింది.

ఈ కార్యక్రమంలో ఎస్పాల్ సృజన అజయ్ మనోజ్ బృందం అనేక విప్లవ గేయాల ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసించిన వారు సిపిఐ పార్టీకి చెందిన భాగం హేమంతరావు, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఎం కు చెందిన బొంతు రాంబాబు ఐఎఫ్టియు జాతి నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు మహిళా సంఘం నాయకురాలు పోటు కళావతి. పి ఓ డబ్ల్యు నాయకురాలు ఝాన్సీ. గౌరీ.పశ్య పద్మ, పీవీ శ్రీనివాసరావు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్. కే వై రామచంద్రరావు, న్యూ డెమోక్రసీ నాయకులు గౌని ఐలయ్య, బండారు ఐలయ్య, ప్రముఖ కవి జీవన్ సార్, తదితరులు పాల్గొనగా ఈ కార్యక్రమానికి రాయల చంద్రశేఖర్ అభిమానులు భక్త రామదాసు కళాక్షేత్రం లో పెద్ద ఎత్తున చేరుకోగా ఆయనకు ఘనమైన నివాళులర్పించారు.





## తాళం వేసిన ఇళ్లు, షట్టర్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న పార్ధీ గ్యాంగ్ అరెస్టు

**ఇద్దరు నిందితులు అదుపులో.. 11 చోరీ కేసుల్లో నేరాల అంగీకారం**

**శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** తాళం వేసి ఉన్న ఇళ్లు, షట్టర్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న పార్ధీ గ్యాంగ్‌కు చెందిన ఇద్దరు నిందితులను శంకర్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి నగదు రూ.5 వేలతో పాటు అర తులం బంగారం, తాళాలు పగులగొట్టేందుకు ఉపయోగించే ఇనుప రాడ్‌ను స్వాధీనం చేసుకున్నారు. శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్ వర్తి గ్రామంలో ఆగస్టు 11వ తేదీ అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో చోరీ జరిగింది. ఇంటి తాళాన్ని ఇనుప రాడ్‌తో పగులగొట్టి లోపలికి ప్రవేశించిన నిందితులు అల్మారాకు ఉన్న తాళాన్ని సైతం పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలు, నగదును అపహరించి పరారయ్యారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆదివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో రైస్ మిల్ రోడ్డు సమీపంలోని తాత్కాలిక గుడిసెల వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో వారు మహారాష్ట్రకు చెందినవారిగా గుర్తించారు. అదుపులోకి తీసుకున్న వారిని విచారించగా, గత ఆరు నెలలుగా శంకర్‌పల్లి, బీడీఎల్ భానూర్, గజ్వేల్ తదితర ప్రాంతాల్లో తాళం వేసి ఉన్న ఇళ్లు, షట్టర్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 11 చోరీ కేసులకు సంబంధించి నేరాలను అంగీకరించినట్లు దర్యాప్తులో తేలింది.

### గ్యాంగ్ నేర విధానం

పోలీసుల వివరాల ప్రకారం.. ఈ గ్యాంగ్‌లో సుమారు 20 నుంచి 30 సంవత్సరాల వయస్సు కలిగిన ఐదుగురు పురుషులు ఉన్నారు. వీరు మహారాష్ట్రలోని సోలాపూర్, జాల్నా జిల్లాల పరిసర ప్రాంతాల నుంచి రైలు మార్గంలో మహిళలు, చిన్న పిల్లలతో కలిసి శంకర్‌పల్లి, లింగంపల్లి, టోలిచౌకి ప్రాంతాలకు వచ్చేవారు. నిర్మాణంలో ఉన్న భవనాల సమీపంలో తాత్కాలికంగా టెంట్లు ఏర్పాటు చేసుకుని నివసిస్తూ, పగటి సమయంలో మహిళలు, చిన్న పిల్లలతో కలిసి గ్రామాల్లో సంచరిస్తూ తాళం వేసి ఉన్న ఇళ్లు, షట్టర్లు, నిర్మానుష్య ప్రాంతాలను గుర్తించేవారు. రాత్రి సమయంలో పురుషులు పొలాలు, చెట్ల పొదలు, ఇతర నిర్మానుష్య ప్రాంతాల గుండా కాలినడకన లేదా బైక్‌లపై వెళ్లి శివారు ప్రాంతాల్లోని ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడేవారని పోలీసులు తెలిపారు. చోరీలకు వెళ్లే సమయంలో ముఖాలకు మాస్కులు, చేతులకు గ్లోవ్‌లు ధరించి, ఒకరు లేదా ఇద్దరు కాపలాగా ఉండగా మిగిలిన వారు ఇనుప రాడ్లతో తాళాలు పగులగొట్టి ఇళ్లలోకి ప్రవేశించేవారు. బంగారం, వెండి ఆభరణాలు, నగదు, ఇతర విలువైన వస్తువులను అపహరించేవారు. ఎవరైనా అడ్డుకునే ప్రయత్నం చేస్తే దాడి చేసేందుకు కొడవలి వంటి ఆయుధాలను కూడా వెంట తీసుకెళ్లినట్లు దర్యాప్తులో వెల్లడైంది. చోరీ చేసిన సొత్తును గ్యాంగ్‌లోని శివమణి, ఇతర మహిళల ద్వారా విక్రయించి సొమ్ము చేసుకునేవారని పోలీసులు తెలిపారు.

# మధిరను 'కమిషన్ల మధిర'గా మార్చేస్తున్నారా..?

**ఔటర్ రింగ్ రోడ్డు ఎవరి కోసం? ప్రజల కోసమా.. కమిషన్ల కోసమా...?**

**భవిష్యత్ లో రోడ్డున పడనున్న మధిర వ్యాపారస్తులు**

**అభివృద్ధి పేరుతో విధ్వంసం వద్దు.. రైతులు, వ్యాపారుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు**

**మధిరకు ఓ ఆర్ ఆర్ అవసరమేమిటి...?.. భట్టి ప్రజలకు సమాధానం చెప్పాలి: లింగాల కమల్‌రాజు**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఒకప్పుడు చరిత్ర, త్యాగాలు, విద్యా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన మధిరను నేడు 'కమిషన్ల మధిర'గా మార్చే పరిస్థితి తీసుకొచ్చారని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు తీవ్రస్థాయిలో విమర్శించారు. మధిరలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న విధ్వంసాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మధిరలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "మధిరకు ఔటర్ రింగ్ రోడ్డు ఎందుకు? ప్రజల కోసమా.. కమిషన్ల కోసమా?" అని ప్రశ్నించారు. మధిర చుట్టూ ఓ ఆర్ ఆర్ నిర్మాణంతో పట్టణంలోకి వచ్చే వాహనాలు తగ్గిపోతే చిరు, చిన్న వ్యాపారాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

### "చిరు వ్యాపారుల పొట్ట కొట్టే అభివృద్ధి ఎవరి కోసం...?"

రోడ్డు విస్తరణ పేరుతో చిరు వ్యాపారుల ర్యాంపులు, బ్లెంపులు, సన్‌సైడ్లు, బోర్డులు తొలగించారని, వాటిని తిరిగి ఏర్పాటు చేసుకోవడానికి ఒక్కో వ్యాపారికి రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు భారం పడుతోందని కమల్‌రాజు అన్నారు. సామాన్యుల నిర్మాణాలపై కఠినంగా వ్యవహరిస్తూ అధికార పార్టీ కార్యాలయం విషయంలో మాత్రం ఎందుకు అదే నిబంధనలు అమలు చేయలేదని ప్రశ్నించారు.

### "ఖమ్మంకే లేని ఓ ఆర్ ఆర్.. మధిరకే ఎందుకు...?"

విజయవాడ, ఖమ్మం, వరంగల్ వంటి నగరాలకు లేని ఔటర్ రింగ్ రోడ్డు మధిరకు ఎందుకు అవసరమని కమల్‌రాజు నిలదీశారు. ఓ ఆర్ ఆర్ వల్ల మధిరకు వచ్చే వాహనాలు పట్టణంలోకి రాకుండా నేరుగా వెళ్లిపోతే టీ దుకాణాలు, హోటళ్లు, వస్త్ర దుకాణాలు, ఇతర చిరు వ్యాపారాల ఆదాయంపై ప్రభావం పడుతుందని అన్నారు. ఓఆర్ఆర్ పేరుతో వందల ఎకరాల వ్యవసాయ భూములు సేకరిస్తున్నారని, రైతులకు మార్కెట్ విలువకు తగిన పరిహారం అందించకుండా భూములు తీసుకుంటే తీవ్ర అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. "రైతుల భూములను తీసుకుని వారికి న్యాయం చేయకపోతే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు" అని హెచ్చరించారు.

### "ప్రజల కోసం అభివృద్ధి అయితే మేము చెప్పిన పనులు చేయండి"

వా==కు కేటాయిస్తున్న నిధులతో మధిరకు వచ్చే ప్రధాన రహదారులపై సెంట్రల్ లైటింగ్, డివైడర్లు ఏర్పాటు చేసి పట్టణాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సూచించారు. ట్యాంక్‌బండ్‌ను మరింత అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు చేపడితే చిరు వ్యాపారాలకు ఉపాధి పెరుగుతుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మధిరలో నిర్మించిన రోడ్లు, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, ట్యాంక్‌బండ్, ఆస్పత్రి, మార్కెట్, చెక్‌డ్యామ్ తదితర అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ.. "మేము చేసిన అభివృద్ధిని చెప్పుకోవడం కాదు.. దాన్ని మరింత మెరుగుపరచి చూపించాలి" అని అన్నారు.

### "ఓ ఆర్ ఆర్ ఎందుకోసం వస్తుందో భట్టి ప్రజలకు వివరించాలి"

మధిర చుట్టూ ప్రతిపాదిస్తున్న ఔటర్ రింగ్ రోడ్డు ఉద్దేశం, భూముల సేకరణ, రైతులకు అందించే పరిహారం, పట్టణ వ్యాపారాలపై పడే ప్రభావంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని కమల్‌రాజు డిమాండ్ చేశారు. "మధిరలోకి ప్రజలు రాకుండా చేసే అభివృద్ధి మాకు అవసరం లేదు. ప్రజలు మధిరకు వచ్చేలా, వ్యాపారాలు పెరిగేలా అభివృద్ధి చేయాలి" అని అన్నారు. అభివృద్ధి పేరుతో ప్రజల భవిష్యత్తును, రైతుల భూములను, వ్యాపారుల ఉపాధిని దెబ్బతీయవద్దని సూచించారు. ప్రజలు ప్రశ్నించడం మానేస్తే ఏకపక్షంగా పనులు కొనసాగించే ప్రమాదం ఉందని, మధిర ప్రజలు, రైతులు, వ్యాపారులు ఈ అంశంపై అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఓఆర్ ఆర్ తో భూములు కోల్పోయే రైతులకు, వ్యాపారుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పార్టీ అండగా నిలిచి పోరాటం చేస్తుందని లింగాల కమల్‌రాజు స్పష్టం చేశారు. ఈ సమావేశములో లింగాల కమల్ రాజు గారితో పాటుగా చిత్తారు నాగేశ్వరరావు, బిక్కి కృష్ణ ప్రసాద్, యన్నంశెట్టి వెంకట అప్పారావు, అరిగే శ్రీనివాసరావు, రావూరి శ్రీనివాసరావు బొగ్గుల భాస్కర్ రెడ్డి, వంకాయలపాటి నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, బొగ్గుల వీరారెడ్డి, పరిశ శ్రీనివాసరావు, ఆళ్ల నాగబాబు, చీదిరాల రాంబాబు, షేక్ సైదా, వెంపటి నాగేశ్వరరావు, నాగులవంచ రామారావు, లంకమళ్ళ నాగేశ్వరరావు, అబ్బూరి రామన్, ధిల్లు, గుగులోత్ కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పారిశ్రామిక రసాయనాల అక్రమ విక్రయం

**ఐదుగురు నిందితులపై కేసు.. భారీగా వాహనాలు స్వాధీనం**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్లగొండ జిల్లా: పారిశ్రామిక రసాయనాలను అక్రమంగా దారి మళ్లించి విక్రయిస్తున్న ముఠాపై పోలీసులు దాడులు నిర్వహించారు. రసాయనాలను అనుమతులు లేకుండా తరలిస్తున్నట్లు గుర్తించి పలువురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. రూ.65 లక్షల రసాయనాల తరలింపునిందితులు రసాయనాలను ట్యాంకర్ వాహనాల్లో తరలిస్తూ, వాటిని అక్రమంగా విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. విచారణలో భాగంగా పలువురు వ్యక్తుల వివరాలను సేకరించారు. ఐదు వాహనాలు స్వాధీనం పోలీసులు 2 ట్యాంకర్ వాహనాలు, 1 మినీ డి సేమ్, 2 కెమికల్ ట్యాంకర్లను స్వాధీనం చేసుకున్నారు. వాటి నంబర్లు గా ఉన్నాయి. పారిశ్రామిక రసాయనాలను అనుమతులు లేకుండా తరలించడం, విక్రయించడం చట్టవిరుద్ధమని పోలీసులు హెచ్చరించారు. రసాయనాల అక్రమ రవాణాకు సహకరించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# తాళం వేసిన ఇళ్లు, షట్టర్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న పార్ధీ గ్యాంగ్ అరెస్టు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** తాళం వేసి ఉన్న ఇళ్లు, షట్టర్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న పార్ధీ గ్యాంగ్‌కు చెందిన ఇద్దరు నిందితులను శంకర్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి నగదు రూ.5 వేలతో పాటు అర తులం బంగారం, తాళాలు పగులగొట్టేందుకు ఉపయోగించే ఇనుప రాడ్‌ను స్వాధీనం చేసుకున్నారు. శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్ వర్తి గ్రామంలో ఆగస్టు 11వ తేదీ అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో చోరీ జరిగింది. ఇంటి తాళాన్ని ఇనుప రాడ్‌తో పగులగొట్టి లోపలికి ప్రవేశించిన నిందితులు అల్మారాకు ఉన్న తాళాన్ని సైతం పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలు, నగదును అపహరించి పరారయ్యారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆదివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో రైస్ మిల్ రోడ్డు సమీపంలోని తాత్కాలిక గుడిసెల వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో వారు మహారాష్ట్రకు చెందినవారిగా గుర్తించారు. అదుపులోకి తీసుకున్న వారిని విచారించగా, గత ఆరు నెలలుగా శంకర్‌పల్లి, బీడీఎల్ భానూర్, గజ్వేల్ తదితర ప్రాంతాల్లో తాళం వేసి ఉన్న ఇళ్లు, షట్టర్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 11 చోరీ కేసులకు సంబంధించి నేరాలను అంగీకరించినట్లు దర్యాప్తులో తేలింది.

**గ్యాంగ్ నేర విధానం**

పోలీసుల వివరాల ప్రకారం.. ఈ గ్యాంగ్‌లో సుమారు 20 నుంచి 30 సంవత్సరాల వయస్సు కలిగిన ఐదుగురు పురుషులు ఉన్నారు. వీరు మహారాష్ట్రలోని సోలాపూర్, జాల్నా జిల్లాల పరిసర ప్రాంతాల నుంచి రైలు మార్గంలో మహిళలు, చిన్న పిల్లలతో కలిసి శంకర్‌పల్లి, లింగంపల్లి, టోలిచౌకి ప్రాంతాలకు వచ్చేవారు. నిర్మాణంలో ఉన్న భవనాల సమీపంలో తాత్కాలికంగా టెంట్లు ఏర్పాటు చేసుకుని నివసిస్తూ, పగటి సమయంలో మహిళలు, చిన్న పిల్లలతో కలిసి గ్రామాల్లో సంచరిస్తూ తాళం వేసి ఉన్న ఇళ్లు, షట్టర్లు, నిర్మానుష్య ప్రాంతాలను గుర్తించేవారు. రాత్రి సమయంలో పురుషులు పొలాలు, చెట్ల పొదలు, ఇతర నిర్మానుష్య ప్రాంతాల గుండా కాలినడకన లేదా బైక్‌లపై వెళ్లి శివారు ప్రాంతాల్లోని ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడేవారని పోలీసులు తెలిపారు.

చోరీలకు వెళ్లే సమయంలో ముఖాలకు మాస్కులు, చేతులకు గ్లోవ్‌లు ధరించి, ఒకరు లేదా ఇద్దరు కాపలాగా ఉండగా మిగిలిన వారు ఇనుప రాడ్లతో తాళాలు పగులగొట్టి ఇళ్లలోకి ప్రవేశించేవారు. బంగారం, వెండి ఆభరణాలు, నగదు, ఇతర విలువైన వస్తువులను అపహరించేవారు. ఎవరైనా అడ్డుకునే ప్రయత్నం చేస్తే దాడి చేసేందుకు కొడవలి వంటి ఆయుధాలను కూడా వెంట తీసుకెళ్లినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

చోరీ చేసిన సొత్తును గ్యాంగ్‌లోని శివమణి, ఇతర మహిళల ద్వారా విక్రయించి సొమ్ము చేసుకునేవారని పోలీసులు తెలిపారు.

**అదుపులో ఉన్న నిందితులు**

ఏ3) విశాల్ భగవత్ షిండే, తండ్రి: భగవత్ టికులే షిండే, వయస్సు 19 సంవత్సరాలు, వృత్తి: కూలీ, నివాసం: జాడి, పోస్టు: ఉపలే ధుమాలా, తాలూకా: బార్షి, జిల్లా: సోలాపూర్, మహారాష్ట్ర.

ఏ4) కృష్ణ దండేకర్ భోంస్లే, తండ్రి: దండేకర్ భోంస్లే, వయస్సు 19 సంవత్సరాలు, వృత్తి: వ్యవసాయం, నివాసం: ఖేర్ గ్రామం, జాల్నా తాలూకా, జిల్లా: జాల్నా, మహారాష్ట్ర.

పరారీలో ఉన్న నిందితులు

ఏ1) శివాజీ భోంస్లే ఏ శ్రీనివాస్ భోంస్లే ఏ శివా

ఏ2) రాహుల్ విజయ్ పవార్

ఏ5) రాహుల్ మామగారు

ఏ6) జమున

వీరు ప్రస్తుతం పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

**స్వాధీనం చేసుకున్న వస్తువులు**

నిందితుల నుంచి రూ.5,000 నగదు, అర తులం బంగారం, తాళాలు పగులగొట్టేందుకు ఉపయోగించే ఇనుప రాడ్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. చోరీలకు సంబంధించిన మరింత సొత్తు, నేరానికి ఉపయోగించిన సామగ్రిని స్వాధీనం చేసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోంది.

**ఆపరేషన్‌లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది**

జి. రుద్వీర్ కుమార్ -- ఇన్‌స్పెక్టర్

కె. సురేష్ -- ఎస్ఐపీ

ఏఎస్ఐ నాగి రెడ్డి

పీసీ నాగభూషణం

పీసీ యాదగిరి

ఇతర పోలీసు సిబ్బంది

**ప్రజలకు పోలీసుల సూచనలు**

ఇళ్లను ఖాళీగా ఉంచి బయటకు వెళ్లే సమయంలో ప్రజలు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. విలువైన బంగారు ఆభరణాలు, నగదును ఇంట్లో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా సంచార గుంపులు కనిపించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని, ఈ కేసులకు సంబంధించి మరిన్ని వివరాలను వెలికితీసేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు శంకర్‌పల్లి పోలీసులు తెలిపారు.

# మూవ్ ది వీల్ ఫౌండేషన్ చైర్మన్లు సునితా రెడ్డి, అంజనల సేవలు అభినందనీయం

**విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేత**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** చెప్పడం కన్నా చేతనైనంత సాయం చేసి ఆదుకోవడమే నిజమైన సేవ అని శంకర్‌పల్లి బాలికల ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేదశ్రీ, కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మధురవేణి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మూవ్ ది వీల్ ఫౌండేషన్ చైర్మన్లు సునితా రెడ్డి, అంజన ఆధ్వర్యంలో పాఠశాలల్లో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా మూవ్ ది వీల్ ఫౌండేషన్ నిర్వాహకులు తమ పాఠశాలల విద్యార్థులతో పాటు ఇతర పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా వివిధ రకాలుగా సహాయం అందిస్తూ ప్రోత్సహిస్తున్నారని అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా పేద విద్యార్థులకు అండగా నిలిస్తే వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు బోధన అందిస్తూ వారి విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచడంతో పాటు ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహిస్తున్న ఫౌండేషన్ సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మూవ్ ది వీల్ ఫౌండేషన్ సిబ్బంది శిరీష, ప్రవీణ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన మునుగోడు 108 సిబ్బంది

**మునుగోడు క్రైమ్ మిర్రర్ (ఆగస్టు 16):** సమయస్ఫూర్తితో వ్యవహరించి, సిపిఆర్ చేసి ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడారు 108 అత్యవసర వైద్య సేవల సిబ్బంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మునుగోడు మండల కేంద్రంలోని చండూరు రోడ్డులో ఉన్న కెనరా బ్యాంక్ సమీపంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి.ఈ పనుల్లో నిమగ్నమైన బీహార్ రాష్ట్రానికి చెందిన కార్మికుడు ముజామిల్ ప్రమాదవశాత్తు 11 కేవీ విద్యుత్ వైర్లకు తాకడంతో తీవ్ర విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. ఇది గమనించిన తోటి కార్మికులు, స్థానికులు వెంటనే 108 కు సమాచారం అందించారు. కాల్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది, అచేతనంగా పడి ఉన్న ముజామిల్‌ను పరిశీలించారు. క్షణం కూడా ఆలస్యం చేయకుండా 108 ఈఎమ్‌టి నల్లగంటి వరప్రసాద్, పైలట్ ఎస్.కె. మున్నీర్ ఆయనకు వెంటనే సిపిఆర్ నిర్వహించి శ్వాస పునరుద్ధరించారు. అనంతరం ప్రాథమిక చికిత్స అందిస్తూ మెరుగైన వైద్యం కోసం బాధితుడిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి సకాలంలో సిపిఆర్ చేసి ప్రాణాలు నిలిపిన 108 సిబ్బంది వరప్రసాద్, మున్నీర్‌లను స్థానికులు, గ్రామస్తులు అభినందించారు.

# నూతన దేవాలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం: జిఎంఆర్

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 14: బీరంగూడ డివిజన్ పరిధిలోని ఇసుకబావి కాలనీలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, నాగదేవత, శివలింగ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం మూడు రోజుల పాటు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. నూతన దేవాలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం తులసివనం కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జగదీష్, యూనిస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

